లోకక్షేమగాథలు

బోధచైతన్య

లోకక్షేమగాథలు

బోధచైతన్య

ప్రచురణ:
ధర్మదీపం ఫౌండేషన్
హైదరాబాద్ స్టడీసర్కిల్
1-2-365/25/సి, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్,
దోమల్‌గూడ, హైదరాబాద్-500 029.
ఫోన్:040-27635654.

Lokakshema Gathalu

Translated by : Bodha Chaitanya

లోకక్షేమగాథలు

అనువాదం : **బోధచైతన్య**

© **ధర్మదీపం ఫౌండేషన్**

మొదటి ముద్రణ : ఆగష్టు, 2012

ప్రచురణ సంఖ్య : 19

ప్రతులు : 1000

వెల : ₹ 100/-

ప్రతుల కొరకు:

ఆర్ట్స్ & లెటర్స్

ఫోన్ : 040-27635654

డి.టి.పి.

శ్రీమారుతీ గ్రాఫిక్స్

సెల్: 9949298724

ముద్రణ:

కళాజ్యోతి ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్

1-1-60/5, ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

ముషీరాబాద్, హైదరాబాద్-500 020

ఫోన్ : 040-27645536

విషయానుక్రమణిక

1. మట్టకుండలి 1
2. దీర్ఘాయువు 3
3. దేవదత్తుడు 9
4. శ్యామావతి 13
5. శుభకరసింహుడు 17
6. అస్వస్థ భిక్షువు 20
7. నందగోపుడు 21
8. మరీచిక 24
9. సప్తవర్గీయ భిక్షువులు 27
10. లోకక్షేముడు 32
11. గయాశీర్షుడు 37
12. ఛత్రపాణి 40
13. కుండలకేశి 43
14. కుమారజీవుడు 47
15. జీవకుడు 54
16. పూర్ణుడు 57
17. రేవతుడు 62
18. సారిపుత్రుని మేనమామ 65
19. పటాచార 68
20. తిత్తిరీయ బ్రహ్మచర్యం 71
21. సిరిమ 75
22. పరిత్రాణములు 80
23. మాగంధియుడు 84
24. ఉగ్రసేనుడు 86
25. సుభద్ర 91
26. బాలనక్షత్రం 94
27. ధనపాలుడు 98
28. పాలిలేయకం 101
29. కపిలుడు 105
30. శూరంగముడు 109
31. కర్మపాలుడు 114
32. వాశిష్ఠుడు 117

అనుబంధం

1) కర్మ 120
2) సార్థవాహుడు 127
3) దిశాప్రముఖుడు 130
4) ప్రకృతి 132

నమో తస్స భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స

అనువాదకుని మాట

ఈ పుస్తకం తొలి ముద్రణ పదిహేనేండ్ల క్రితం జరిగింది. ఆ తరువాత మరో రెండు ముద్రణలు కూడా జరిగి చివరగా ఉచిత పంపిణీ కోసం తైవాన్‌లోనూ ముద్రణ పొందింది. తైవాన్‌లో ముద్రణ పొందిన ఈ అనువాదకుని నాలుగైదు పుస్తకాల్లో ఇదొకటి. పదిహేనేండ్లనాటి పుస్తకాన్ని మళ్ళీ చదివి చూస్తే సంస్కరించవలసిన అవసరం కనిపించింది. అప్పట్లో తగినంత సంయమం (restraint) లేకపోవడం వల్ల అక్కడక్కడా అనౌచిత్యాలు, అధిక ప్రసంగాలు చోటు చేసుకొన్నాయి. వాటినన్నింటినీ తొలగించి సరిచేయడంతో బాటు రెండు కథలను తొలగించివేయడం కూడా జరిగింది. 1.ఉదయి (పేలవమైన కథ), 2 నకులమాత (ఆక్షేపణీయమైన కథ). వీటికి బదులు నష్టపరిహారంగా పాఠకులకు అనుబంధంలో నాలుగు అంశాలను అదనంగా పొందుపరచడం జరిగింది.

ఈ పుస్తకంలోని కథలు సగానికి పైగా బౌద్ధభావవేదికను ఆధారంగా చేసుకొని అల్లబడిన కొత్త కథలు. తక్కినవి బౌద్ధంలో కనిపించే వృత్తాంతాలే. అధ్యాత్మిక విషయాలను తెలియజేయడమే ఈ కథల ప్రధానలక్ష్యం.

చాలా తక్కువ తీసుకొని ఎక్కువ ఇచ్చేవి ఈ సృష్టిలో రెండే రెండని విజ్ఞులంటారు. 1. చెట్టు, 2. ఆవు. పాఠకుని పఠనసమయం తక్కువగా తీసుకొని అదే సమయంలో ఎక్కువ ఇవ్వాలనే ప్రయత్నం ఈ కథల్లో కనిపించవచ్చు.

సంస్కరింపబడి విస్తరింపబడిన ఈ పుస్తకాన్ని ధర్మదీపం ప్రచురణగా ముద్రించి వెలువరించిన **శ్రీ చెన్నూరి ఆంజనేయరెడ్డి గారికి** ధన్యవాదములు.

మట్ఠకుండలి*

మనిషిని మృత్యువు ఒడిలోకి చేర్చే 404 వ్యాధుల్లో ఒక వ్యాధి వల్ల మట్ఠకుండలి అనే బ్రాహ్మణ యువకుడు లేవలేని మాట్లాడలేని దుస్థితికి చేరుకొన్నాడు. మరణం ఆసన్నమైందని అతనికి తెలిసిపోయింది. కన్నులు మూసుకొన్నాడు. బుద్ధభగవానుని ప్రసన్న గంభీర కరుణా రూపం స్మృతిపథంలోకి వచ్చింది. మనస్సులో ఇలా ప్రార్థించాడు: "ఆదిత్యబంధూ, శాక్యమునీ, లోకనాథా, దయానిధీ ఇప్పుడు నీ దర్శనం కోసం నడిచివచ్చే స్థితిలో లేను. చేతులెత్తి నమస్కరించే స్థితిలోనూ లేను. ఆరోగ్యం బాగా ఉన్న దినాల్లో మీ ప్రవచనాల విలువను అవసరాన్ని గుర్తించని మూఢునిగానే జీవితం గడిపివేశాను. ఇక్కడ నేనొక ఆగంతుకుణ్ణి (stranger, traveller) అనే విషయం గమనించకపోవడం వల్ల చాలా అనర్థం జరిగిపోయింది. అతిథిగా కొన్నాళ్ళుండి వెళ్ళిపోవలసినవాడిననే అవగాహన లేకపోవడం వల్ల రాగద్వేషాలు పెంచుకొని అకుశలకర్మలు చాలా చేశాను. ఇష్టులు, అనిష్టులు; మిత్రులు, శత్రువులు; స్వకీయులు, పరకీయులు – ఇలా విభాగం చేసుకొని లెక్కలేనన్ని అకృత్యాలు చేశాను, చేయించాను. ఇతరులు చేస్తుంటే చూసి ఆనందించాను. నా కోసం ఎంతో త్యాగం చేసిన తలిదండ్రుల పట్ల చాలా నిర్లక్ష్యంగా నడుచుకొన్నాను. పెద్దలను గురువులను హేళనగా మాట్లాడాను. పరుషవాక్కులతో చాలామందిని గాయపరచాను. మీ దివ్యవచనాలను పూర్వం ఇలా యథేచ్ఛగా ఉల్లంఘించి ఇప్పుడు పశ్చాత్తాపంతో తపించిపోతున్నాను. ఓ దయాసముద్రా, నా తప్పులన్నిటినీ క్షమించి నన్ను అనుగ్రహించు. నా పుణ్యవృద్ధి కోసం ఈ మానసిక పూజను స్వీకరించవలసినదిగా మనవి చేస్తున్నాను. ఈ భూమాత ఒడిలో ఎన్నో సుగంధపుష్పాలు, రసభరితఫలాలు, పరమ పవిత్రమైన తులసి బిల్వదళాలు, పుణ్యనదీ జలాలున్నాయి. వాటినన్నిటినీ భక్తితో నీకు మానసికంగా సమర్పిస్తున్నాను. పుణ్యభాగీరథీనది ఇసుకరేణువులు ఎన్ని ఉన్నాయో అన్ని సాష్టాంగ నమస్కారములు చేస్తున్నాను. శరణు శరణు దేవా!"

---

* *మెరుగులు దిద్దిన చెవిపోగులవాడని అర్థం.*

ఆ భక్తిభావం వల్ల, ఆ శ్రద్ధ వల్ల, ఆ ప్రార్థన వల్ల, ఆ మానసిక పూజ వల్ల అతని చిత్తంలో బలమైన పుణ్యసంస్కారములు ఉద్భవించాయి. తనువు విడిచినప్పుడు ఆ పుణ్యబలం, తోడుగా నిలిచి త్రయత్రింశత్ దేవలోకానికి అతణ్ణి చేర్చింది.

ఒకనాటి భిక్షుసమావేశంలో దివ్యజ్ఞానసంపన్నుడైన తథాగతుడు మట్ఠకుండలి ప్రస్తావన చేస్తూ క్రింది గాథను పలికినాడు:

మనోపుబ్బంగమా ధమ్మా మనోసేట్ఠా మనోమయా
మనసా చే పసన్నేన భాసతి వా కరోతి వా
తతో నం సుఖమన్వేతి ఛాయావ అనపాయినీ 1-2

మనోవాక్కాయ కర్మలు ఏది జరుగాలన్నా ముందుగా మనస్సులో ఆయా పనులకు సంబంధించిన సంకల్పచేతన ("ఇలా ఇలా ఆలోచిస్తాను, ఇలా ఇలా మాట్లాడుతాను, ఇలా ఇలా నడచుకొంటాను" అనేటటువంటి మనఃస్పందనకు పేరు చేతన. ఇంగ్లీషులో intention, volition, will) తలెత్తాలి. కనుక కర్మల విషయంలో మనస్సే ప్రధానం. మనస్సు ఏ తీరుగా ఉంటుందో పనులూ ఆ తీరుగానే ఉంటాయి. రాగద్వేషాలు లేని ప్రసన్నమైన మనస్సుతో ఎవడైతే మాట్లాడుతాడో పనులు చేస్తాడో అట్టివానిని సుఖం నీడలాగా అనుసరిస్తుంది.

దీర్ఘాయువు

కాశి, కోసల రాజులకు 32 తరాలుగా వైరం, ఒక తరంలో కాశీరాజైన బ్రహ్మదత్తుడు పెద్ద సైన్యాన్ని సమకూర్చుకొని కోసల మీదికి దండెత్తాడు. అప్పుడు కోసలరాజ్య రక్షణవ్యవస్థ బలహీనంగా ఉండినది. కోసలరాజు దీధితి యుద్ధంలో పరాజయం తప్పదని తలచి మారువేషం ధరించి గర్భవతిగా ఉన్న భార్యను వెంటబెట్టుకొని రహస్యమార్గం ద్వారా కోటనుండి బైటపడినాడు. బ్రహ్మదత్తుడు తనను వెదకి పట్టుకొనే ప్రయత్నాలు చేస్తాడని తెలుసు కనుక అతనికి అనుమానం కలుగని ప్రదేశమే తనకు క్షేమమని భావించి కాశీనగరానికి చేరి ఒక కుమ్మరి ఇంట తలదాచుకొన్నాడు. బ్రహ్మదత్తుడు కోసలను స్వాధీనం చేసుకొని కాశీనగరానికి తిరిగివచ్చి దీధితిని వెదకిపట్టుకొనే ప్రయత్నాలను ముమ్మరం చేశాడు. అగ్నిశేషం, శత్రుశేషం ఉండరాదని అతని భావన.

కుమ్మరి ఇంట తలదాచుకొన్న కొన్నాళ్ళకు దీధితికి కుమారుడు కలిగాడు. ఆ బిడ్డకు దీర్ఘాయువు అని పేరు పెట్టాడు. పదహారు సంవత్సరముల వరకు అతణ్ణి తన దగ్గరే ఉంచుకొని తనకు తెలిసిన విద్యలన్నీ నేర్పి “నాయనా దీర్ఘాయూ, మనం కుమ్మరులం కాము. కోసల సింహాసనం పోగొట్టుకున్నవాణ్ణి నేను. నీవు ఆ సింహాసనానికి వారసుడవు. ఇదీ మన కథ. పరిస్థితులు ఒక్కలాగా ఉండవు. ఇంతవరకు ఇక్కడ క్షేమంగా గడిపాము. ఎప్పుడేమవుతుందో చెప్పలేము. మా ఆశాజ్యోతివి నీవు. నీవు భద్రంగా ఉండాలి. కనుక నీవు మాకు దూరంగా ఊరి వెలుపల ఎక్కడైనా భద్రమైన చోటు నివాసంగా చూసుకొని జాగ్రత్తగా ఉండుము” అని దీవించి పంపాడు.

* * * * *

కోసలరాజుకు మంగలిగా పని చేసిన సుకేశునికి స్వంతదేశంలో జీవనం సుఖంగా ఉండడం లేదు. రాజులకు క్షవరం చేసిన చేయి సామాన్యజనులకు చేయాలంటే బద్ధకిస్తుంది కనుక అతను మేలైన జీవనం కోసం రాజులనే

ఆశ్రయించాలనే ప్రయత్నంగా కాశీనగరానికి వచ్చాడు. ఆ నగరంలోని కుమ్మరవీధిలో వెళ్తుండగా ఒక ఇంటి ముందు సారెను త్రిప్పుతూ ఏకాగ్రచిత్తంతో ఘటనిర్మాణంలో లగ్నమైన ఒక వ్యక్తిని చూసి చాలా ఆశ్చర్యం చెంది నిజమో కాదో అని సంశయించి మళ్ళీ పరిశీలనగా చూసి నిజమే అని తేల్చుకొని తల పంకిస్తూ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ వెళ్ళిపోయాడు.

రాజాశ్రయ సంపాదన మీదనే మనస్సుంచిన దుర్మార్గుడు సుకేశుడు బ్రహ్మదత్తుని దర్శనం పొంది దీధితి దాక్కొనియున్న చోటును తెలిపాడు. బ్రహ్మదత్తుడు ఒక క్షణం ఆలస్యం చేయలేదు. భటులను కుమ్మరవీధికి పరుగెత్తించాడు. దీధితిని, అతని భార్యను బంధించి ఇద్దర్నీ చేర్చి కట్టి ఒక బండి మీద ఎక్కించి నాలుగు వీధులు త్రిప్పి ఆ తరువాత వధ్యశాలలో వధించమని భటులను ఆజ్ఞాపించాడు.

తలిదండ్రులను ఒకసారి చూసి రావాలనిపించి దీర్ఘాయువు నగరంలోకి ప్రవేశించాడు. వధ్యశాలకు తీసుకొనిపోబడుతున్న తలిదండ్రులు కనిపించారు. దీర్ఘాయువు మిక్కుటమైన కోపంతో ఊగిపోయాడు. కుమారుని రౌద్రవదనాన్ని చూసిన దీధితి "నాయనా, ద్వేషం ద్వేషంతో చల్లారదు. మైత్రి వల్లనే చల్లారుతుంది. ఇది నా చివరి సందేశం. మరచిపోవద్దు" అన్నాడు పరమశాంతంగా.

* * * * *

బ్రహ్మదత్తుడు సుఖంగా నిదురిస్తున్నాడు కానీ ఇంకా శత్రుశేషం ఉందని మాత్రం అనుమానిస్తున్నాడు. కుమ్మరవీధినుండి అందిన సమాచారాన్ని బట్టి దీధితికి పదహారేండ్ల కుమారుడున్నాడు. కానీ ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు. పేరు దీర్ఘాయువు.

* * * * *

ఒకనాటి ప్రాతఃకాలం. నిదురనుండి మేల్కొన్న బ్రహ్మదత్తునికి దివ్యమైన వేణుగానం గజశాలనుండి వినిపించింది. ఆ వేణుగాన మాధుర్యానికి తన్మయుడై పోయాడు. ప్రధాన మావటివానిని పిలిపించి "ఆ వేణుగానం చేసిందెవరు?" అని

ప్రశ్నించాడు. “దేవా, అతడు నా శిష్యుడు. పేరు శుభగుప్తుడు. గజదమనవిద్యను నా దగ్గరనుండి నేర్చుకోవడానికోసం మొన్ననే వచ్చి చేరాడు. చాలా మంచి కుర్రవాడు” అన్నాడు మావటివాడు. “ఆ పిల్లవాణ్ణి నావద్దకు వెంటనే పంపించు” అని బ్రహ్మదత్తుడు ఆజ్ఞాపించాడు.

* * * * *

శుభగుప్తుడు దివ్యమైన వేణుగానంతో కాశీరాజును అలరిస్తూ అచిరకాలంలోనే అతనికి అంతరంగికుడయ్యాడు. ఒకనాడు బ్రహ్మదత్తునికి మృగయావినోదం (pleasure of hunting) మీదికి మనస్సు మళ్ళింది. శుభగుప్తుణ్ణి సారథిగా తీసుకొని అడవికి బయలుదేరాడు. బ్రహ్మదత్తుడు అడవిలో వాహనాన్ని ఇష్టం వచ్చినట్లుగా పోనివ్వడం వల్ల రక్షణదళానికి కనబడనంతదూరం వెళ్ళిపోయాడు.

“శుభా, నాకు చాలా అలసటగా ఉంది. వాహనం ఆపు. కాసేపు ఆ చెట్టు క్రింద నీ ఒడిలో తల పెట్టుకొని విశ్రమిస్తాను” అని బ్రహ్మదత్తుడు వాహనం దిగి చెట్టు క్రింద మేను వాల్చి వెంటనే నిదురలోకి జారిపోయాడు. శుభగుప్తుడెవరో కాదు, దీర్ఘాయువే. ఆ అదను కోసమే దీర్ఘాయువు చాలా ఓపికగా ఇన్నాళ్ళు ఎదురు చూస్తున్నాడు. ఒరనుండి కత్తిని పైకి తీశాడు. “ఒక్క వేటుతో ఇతని తల తెగి మూడడుగుల అవతల ఎగిరి పడాలి” అని దీర్ఘాయువు సంకల్పిస్తూ ఉండగానే తండ్రి పలికిన సందేశవాక్యాలు స్మృతిపథంలో తళుక్కున మెరిశాయి. **“నాయనా, ద్వేషం ద్వేషంతో చల్లారదు. మైత్రి వల్లనే చల్లారుతుంది.”** కత్తిని ఒరలోకి దించేశాడు. కొన్ని క్షణాల తరువాత ఆవేశంగా మళ్ళీ కత్తిని ఒరనుండి విసురుగా పైకి తీశాడు. తండ్రి సందేశం మళ్ళీ స్మృతిపథంలో మెరిసింది. కత్తిని మళ్ళీ ఒరలోకి దించేశాడు. ఇంతలో బ్రహ్మదత్తుడు ‘మ్‌మ్‌మ్‌మ్‌మ్’ అని మూలుగుతూ చేతులు కాళ్ళు జాడిస్తూ గాబరాగా మేల్కొని లేచి కూర్చొన్నాడు. “శుభా, చాలా భయంకరమైన పీడకల వచ్చింది. దీధితి కొడుకు దీర్ఘాయువు నన్ను చంపడానికి కత్తితో మీదికి లంఘించిన దృశ్యం కలలో కనబడింది. ఆ భయం నన్నింకా వదలడం లేదు. ఏదీ నీ చేయి ఇలా ఇవ్వు” అన్నాడు కాతరంగా.

దీర్ఘాయువు ఒక చేతితో అతని తల నిమురుతూ మరో చేతితో కత్తిని ఎత్తిపట్టుకొని “రాజా, నేనే దీర్ఘాయువు. నీ వల్ల మా రాజ్యానికి మా వంశానికి తీరని అపకారం జరిగింది. నా తలిదండ్రులను కిరాతకంగా చంపించావు. నిన్ను చంపితేగాని నా పగ చల్లారదు. ఆ పని ఈ వరకే అయ్యుండేది. నా తండ్రి ఇచ్చిన చివరి సందేశం జ్ఞాపకానికి వచ్చినందువల్ల బ్రతికిపోయావు” అన్నాడు ప్రశాంతంగా దీర్ఘాయువు. బ్రహ్మదత్తుడు అతని కాళ్ళమీద పడి ప్రాణభిక్షను అర్థించాడు. “నేనీవరకే ఆ భిక్షను నీకు ఇచ్చియున్నాను. మరి నా విషయం ఏమిటి? నాకు ఆ భిక్ష నీనుండి అందవలసిన అవసరం లేదా?” అన్నాడు దీర్ఘాయువు. “నా వల్ల నీ ప్రాణానికి ఎలాంటి ముప్పు జరుగదని ఈ అడవితల్లి సాక్షిగా శపథం చేస్తున్నాను. కాశీరాజుల శపథం ఏమిటో లోకానికి తెలుసుగదా!” అన్నాడు బ్రహ్మదత్తుడు.

* * * * *

కోసలరాజ్యాన్ని దీర్ఘాయువుకు అప్పగించి బ్రహ్మదత్తుడు అతణ్ణి సగౌరవంగా సాగనంపుతూ “మిత్రమా, నీ వేణుగాన మాధుర్యం కన్నా నా వీనులకు ఎక్కువ ప్రీతినిచ్చేది లోకంలో ఒకటే. మీ నాన్నగారి చరమ సందేశం. ఆ అమృతవాక్కులు మళ్ళీ ఒకసారి వినిపించు” అని ప్రాథేయపడినాడు.

“మన రెండు వంశాలు ముప్పైరెండు తరాలుగా ఒకరిమీద ఒకరు పగ సాధించుకొంటూ వచ్చారు. నీవు నా తలిదండ్రులను చంపావు. నేను నిన్ను చంపి పగ సాధించియుంటే ఏమయ్యేది? నీకు కావలసినవాళ్ళు అదను చూసి నన్ను చంపేవాళ్ళు. నా వాళ్ళు మళ్ళీ అదను చూసి మీవాళ్ళను చంపేవాళ్ళు. ఇలా యుగాంతం వరకూ ప్రతీకారాలు కొనసాగినా ద్వేషం ద్వేషంగానే ఉండిపోతుంది. అది చల్లారదు. మైత్రి వల్లనే ద్వేషం చల్లారుతుంది. మా నాన్నగారి చరమ సందేశ ప్రభావంతో మన ఇరువంశాల మధ్య ద్వేషం అంతరించింది. మైత్రి (loving kindness) నెలకొనింది” అన్నాడు దీర్ఘాయువు.

ఈ పురాతన వృత్తాంతాన్ని ఒకనాటి భిక్షుసమావేశంలో భగవానుడు చెప్పి క్రింది గాథలను కూడా పలికినాడు.

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Lokakshema+Gathalu

* * *